## కన్నతల్లిని వదిలేసిన కొడుకులు.. వీధిపాలైన వృద్ధురాలు



**మోతే , డైనమిక్ న్యూస్** నామవరం గ్రామంలో 95 ఏళ్ల వెంకమ్మను ముగ్గురు కుమారులు నిర్లక్ష్యం చేసి బయటకు పంపిన ఘటన వెలుగుచూసింది. భూమి పంచుకున్న తర్వాత ఆమెను పట్టించుకోలేదని గ్రామస్తులు తెలిపారు. ఆర్డీఓ ఆదేశాలు ఉన్నప్పటికీ భరణం ఇవ్వలేదు. ప్రస్తుతం కుమార్తె వద్ద ఉండగా, గాయంతో సూర్యాపేటలో చికిత్స పొందుతోంది. న్యాయం చేయాలని వృద్ధురాలు విజ్ఞప్తి చేసింది.

## మురికి కాలువలతో ప్రజలకు ఇబ్బందులు.. మున్సిపాలిటీపై నిర్లక్ష్య ఆరోపణలు



**డైనమిక్ న్యూస్, హుజూర్ నగర్** సూర్యపేట జిల్లా హుజూర్నగర్ పట్టణంలోని 16వ వార్డు చిన్నం శ్రీను మిల్లు బజార్ ప్రాంతంలో మురికి కాలువలు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పైప్రాంతాల నుంచి వస్తున్న చెత్త ఒకేచోట పేరుకుపోవడంతో కాలువలు మూసుకుపోయి, మురికి నీరు ఇళ్లలోకి చేరుతోంది.దీంతో దోమలు పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై పలుమార్లు మున్సిపాలిటీ సిబ్బందికి ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆరోపిస్తున్నారు. వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రజా పాలన భాగంగా రాఘవపురాని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**డైనమిక్ న్యూస్ మోతే ఏప్రిల్ 2** మోతే మండలం రాఘవాపురం గ్రామానికి అన్ని గ్రామాలలో తొమ్మిది రోజుల ప్రణాళికలు భాగంగా గ్రామ సవరణ నిర్వహించడం దీనిలో భాగంగా రాఘవపురం గ్రామపంచాయతీలో జరిగే గ్రామ సభకు గౌరవ అడిషనల్ కలెక్టర్ సీతారామారావు హాజరయ్యారు ఈ ఈ కార్యక్రమంలో డిపిఓ యాదగిరి మరియు అడిషనల్ స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్. గ్రామ ఎంపీడీవో ఆంజనేయులు. డిప్యూటీ తాసిల్దార్ పుష్ప. గ్రామ సెక్రటరీ పల్లెల రేణుక.సర్పంచ్ మద్ది మంజుల భాస్కర్ రెడ్డి. వార్డ్ నెంబర్స్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజంతం చేశారు

## మాసాయిపేట్‌లో ప్రజా పాలన గ్రామసభ -- ఫిర్యాదుల వెల్లువ




**డైనమిక్ న్యూస్, మాసాయిపేట్** మెదక్ జిల్లా మాసాయిపేట్ మండల కేంద్రంలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభను సర్పంచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో జ్ఞానజ్యోతి ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.గ్రామసభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్లకు బోనస్, పింఛన్లు, గృహజ్యోతి, కొత్త రేషన్ కార్డులపై చర్చ జరిగింది. గ్రామంలో విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేయగా, సంబంధిత అధికారి స్పందించడం లేదని ఆరోపించారు.మండల కేంద్రంలో పూర్తి స్థాయి పీహెచ్‌సీ లేకపోవడంతో వైద్య సేవలు అందడం లేదని, 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఎమ్మార్వో జ్ఞానజ్యోతి పలు కొత్త పథకాలను ప్రకటించగా, గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామసభలో ప్రజల సమస్యల వెల్లడి



**డైనమిక్ న్యూస్, టేక్మాల్** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ధనుర గ్రామ పంచాయతీలో గ్రామసభను నిర్వహించారు. సర్పంచ్ లలిత శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చించారు. వ్యవసాయం, డ్రైనేజీ, వీధి దీపాలు, రోడ్ల సమస్యలపై ప్రజలు అధికారులకు వినతులు అందజేశారు. అర్హులందరికీ పింఛన్లు, ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్న ఈ సభలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను వెల్లడించారు.

## ప్రజా పాలనతో ప్రజా సమస్యలకు పరిష్కారం: పటేల్ రమేష్ రెడ్డి




**డైనమిక్ న్యూస్, సూర్యాపేట** సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పెన్షన్లు, గృహజ్యోతి, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను అర్హులకు అందజేస్తామన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఆర్డీవో వేణుమాధవ్, ఎంపీడీవో బాలకృష్ణ తదితర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌లో 18--20 వార్డుల్లో ప్రజా పాలన సభలు విజయవంతం




**డైనమిక్ న్యూస్, హుజూర్‌నగర్** పురపాలక సంఘం పరిధిలోని 18, 19, 20వ వార్డుల్లో నిర్వహించిన 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' వార్డు సభలు విజయవంతంగా ముగిశాయి. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నిర్వహించిన ఈ సమావేశాల్లో ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాల అమలుపై చర్చ జరిగింది.ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, పెన్షన్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించారు. అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ప్రజాప్రతినిధులు తెలిపారు.మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్‌చైర్మన్ మల్లికార్జున్, కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, భద్రత, గృహాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. హుజూర్‌నగర్‌లో రూ.125 కోట్లతో 2,160 ఇందిరమ్మ ఇళ్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.

## ఏఐటీయూసీ మఠంపల్లి మండల కార్యదర్శిగా సయ్యద్ రన్ మియా

**సూర్యాపేట,డైనమిక్ న్యూస్** మఠంపల్లి మండల ఏఐటీయూసీ మహాసభలో అధ్యక్షుడిగా చిన్న పంగు శ్రీను, కార్యదర్శిగా సయ్యద్ రన్ మియా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా రన్ మియా మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడతానని తెలిపారు. అలాగే గ్రామాల వారీగా పర్యటించి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని వెల్లడించారు.

## మీ సేవ సేవలకు 3 రోజుల అంతరాయం

**సూర్యాపేట బ్యూరో, డైనమిక్ న్యూస్** సర్వర్ నిర్వహణ పనుల కారణంగా 'మీ సేవ' ఆన్లైన్ సేవలు ఏప్రిల్ 3 సాయంత్రం 5 గంటల నుంచి 5వ తేదీ ఉదయం 8 గంటల వరకు నిలిపివేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ఈ సమయంలో ఆన్లైన్ సేవలు, డిజిటల్ లావాదేవీలు తాత్కాలికంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. అత్యవసర సేవలను ముందుగానే వినియోగించుకోవాలని సూచించారు. నిర్వహణ అనంతరం సేవలు మామూలు స్థితికి వస్తాయని తెలిపారు.

## సెన్సస్ మ్యాపింగ్ పనులు తప్పులు లేకుండా పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్



**నల్గొండ బ్యూరో, డైనమిక్ న్యూస్** జిల్లాలో సెన్సస్ మ్యాపింగ్ పనులను నిర్దిష్ట గడువులోగా ఖచ్చితంగా పూర్తి చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జూమ్ సమావేశంలో తహసీల్దారులు, మున్సిపల్ కమిషనర్లతో ఆయన మాట్లాడారు.శనివారం లోపు మ్యాపింగ్, డేటా ఎంట్రీ పూర్తి చేయాలని సూచించారు. స్లమ్ ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించి జాగ్రత్తగా మ్యాపింగ్ చేయాలని చెప్పారు. ప్రతి 6 ఎన్యూమరేటర్లకు ఒక సూపర్వైజర్ నియమించాలని, ప్రతి హెచ్‌ఎల్‌బీకి ఒక ఎన్యూమరేటర్ ఉండాలని తెలిపారు.డోర్ టు డోర్ సర్వే నిర్వహించి ప్రతి ఇంటి వివరాలను నమోదు చేసి, సీఎంఎస్ పోర్టల్‌లో సమయానికి అప్లోడ్ చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా శిక్షణ ఇచ్చి, ఎలాంటి పొరపాట్లు లేకుండా సెన్సస్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమం: మంత్రి కోమటిరెడ్డి




**నల్గొండ బ్యూరో, డైనమిక్ న్యూస్** ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గురువారం నల్గొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, సన్నబియ్యం వంటి పథకాలు అమలు చేస్తామని, విద్యాభివృద్ధి కోసం మోడల్ స్కూళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అలాగే కొత్తగా ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.మండల అభివృద్ధికి సీసీ రోడ్లు, జూనియర్ కళాశాల, పీహెచ్‌సీ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. నిలిచిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి త్వరలో గృహప్రవేశాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాలకు బస్సులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వంటి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థి అదృశ్యం



**డైనమిక్ న్యూస్, చిలుకూరు** చిలుకూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన ముద్ర నవీన్ (19) అనుమానాస్పదంగా అదృశ్యమయ్యాడు. ఆయన తండ్రి రామలింగేశ్వరరావు. నవీన్ ఈ సంవత్సరం ఇంటర్ ద్వితీయ సంవత్సరం హైదరాబాద్‌లో పూర్తి చేసి మార్చి 26న స్వగ్రామానికి వచ్చాడు.మార్చి 30 సాయంత్రం ఇంట్లో తన మొబైల్ ఫోన్ వదిలి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అతను ప్యాంట్, షర్ట్ ధరించి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.కుమారుడి కోసం వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తల్లి ధనలక్ష్మి చిలుకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై హనుమానాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.నవీన్ ఆచూకీ తెలిసిన వారు ?? 8712686044 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరుతున్నారు.

## 16, 17 వార్డుల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశాలు




**డైనమిక్ న్యూస్, హుజూర్‌నగర్** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 16, 17 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించారు. పీర్ల కొట్టం వద్ద వార్డ్ ఆఫీసర్ సత్యనారాయణ అధ్యక్షతన, 16వ వార్డు కౌన్సిలర్ చిట్టిపోతుల భద్రమ్మ, 17వ వార్డు కౌన్సిలర్ బెల్లంకొండ సంధ్య ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ, పెన్షన్లు పొందని అర్హులు దరఖాస్తులు సమర్పించారు.కార్యక్రమంలో ఎస్సై మోహన్ బాబు, స్థానిక నాయకులు, సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామసభ విజయవంతం



**టేక్మాల్, డైనమిక్ న్యూస్** మెదక్ జిల్లా టేక్మాల్ మండలం బొడ్మట్ పల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామసభ విజయవంతంగా నిర్వహించారు. సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు ఎమ్మార్వో తులసి రామ్ ప్రత్యేక అధికారిగా హాజరయ్యారు.కార్యక్రమం రాష్ట్ర గీతంతో ప్రారంభమై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని గ్రామస్థులకు వినిపించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. లబ్ధిదారులు ప్రభుత్వ సహాయంపై సంతృప్తి వ్యక్తం చేశారు.వ్యవసాయ అధికారి, పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. చివరగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహకు గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

## దాదాయపల్లికి నిధుల వివక్ష ఆరోపణలు

**టేక్మాల్, డైనమిక్ న్యూస్** గ్రామాల అభివృద్ధికి అన్ని పంచాయతీలకు సమానంగా నిధులు కేటాయించాలని, వివక్షకు తావు ఇవ్వకూడదని టేక్మాల్ మండలం దాదాయపల్లి సర్పంచ్, పాలకవర్గం డిమాండ్ చేశారు.తమ గ్రామానికి నిధుల పంపిణీలో అన్యాయం జరుగుతోందని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతర్గత రహదారులు దయనీయ స్థితిలో ఉన్నప్పటికీ సీసీ రోడ్లకు నిధులు కేటాయించలేదని, కనీస మౌలిక సదుపాయాల విషయంలోనూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.మండలంలోని ఇతర గ్రామాలకు మహిళా భవనాల కోసం నిధులు మంజూరు చేసినప్పటికీ దాదాయపల్లిని పక్కన పెట్టారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో నిరసనగా 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' గ్రామ సభలను బహిష్కరించాలని పాలకవర్గం నిర్ణయించింది. తమ గ్రామానికి నిధులు కేటాయించే వరకు ప్రభుత్వ సమావేశాలు నిర్వహించబోమని స్పష్టం చేశారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి నిర్వహణ



**డైనమిక్ న్యూస్, హుజూర్‌నగర్** జై గౌడ్ ఉద్యమం ఆధ్వర్యంలో బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కేశగాని నాగేశ్వరరావు గౌడ్ అధ్యక్షతన, పట్టణ అధ్యక్షుడు వల్లపుదాసు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ వంటి మహనీయులను ఎప్పటికప్పుడు స్మరించుకోవడం అవసరమని, వారి వీరగాథలను భావితరాలకు తెలియజేయాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సోమగాని మహేష్ గౌడ్, పులి నరసింహ గౌడ్, బాలబోయిన సత్యనారాయణ గౌడ్, ఆయిల వెంకన్న గౌడ్, కప్పల హుస్సేన్ గౌడ్, పలగాని సతీష్ గౌడ్, మూర్ల చిరంజీవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

